# * ఆకలి *

శ్రీ దశిక రామారావు

●

అబ్బా! అన్నమాట లేకాని మరిశబ్దం విని పించలేదు.

చూసి చేసేపనిలేదు. చూడక చేసే పని అంతకన్నాలేదు.

అంతాఅయోమయం. అంధకారం. అర్థంకాని ఆర్తనాదాలు. క్షామదేవతా తాండవభంగిమాలు.

అడుగడుక్కీ 'ఆకలి, ఆకలి' అనే భీకరశబ్దాలు. కనివిని ఎరుగని గుండెపగిలే భయంకర దృశ్యాలు.

అహర్నిశాలూ, హద్దూపద్దూ లేని ఆకలిమంటల కాహుతులీ నిరుపేదలు. పెద్ద, చిన్న, ఆడ మగ, నల్ల తెల్ల, భేదంలేని జాడ్యం, కరువుజాడ్యం.

ఈదేవత దృష్టిలో అంతాసమానం. అంతే యీరోజుల్లో.

పోయింది. కన్న కూతురొక్కటి. నన్ను కన్నవారెప్పుడో పోయారు.

నావాళ్ళకు తిండెట్టలేని నాబ్రతుకెందుకూ. ఏంచెయ్యను. నా కడుపే కాలుతోంది. ఇంకొక్కరికెక్కడ.

ఈవేళో రేపో నేనుకూడా...

నాబోటివాళ్ళు లక్షలు, కోట్లు.

అక్షయపాత్ర ఏదీ?

ఎంతమందికీ బిచ్చం. ఎంతవరకీ ముష్టిమెతుకులు.

అదిగో! వెడుతున్నారు. ఎంత మందో? అంతా సర్వసమానత్వం. అంతా భారతదేవి పుత్రులే!

ఎక్కడికి.

అర్థంఉన్న పట్నాలకి.

అర్థంఉంటే అన్నమో.

వెళ్ళి చేసేదేముందీ.

ఏముందీ! తిరిగి, తిరిగి, అన్నమో రామచంద్రా అంటూ దిక్కులేని చావుకోసం. దిక్కు! దిక్కెక్కడుంది.

నా చిట్టితల్లికి దిక్కేదీ?

బ్రతికున్నా, కళ్ళప్పగించి చూస్తున్నా. నీటిబిందువులేనా రాల్చలేకపోయాను. అవును. ఎల్లారాల్చేది. కడుపులో తడి లేకుంటే, కంట్లో తడెక్కడిది.

అయింది. ఇంక ఇక్కడనేముంది. పోతా. రత్నగర్భయని పేరుపొందిన నా దేశాన్ని తలచుకొంటూ శ్మశానాల్ని మించిన గ్రామాలను చూస్తో పొట్ట నింపుతా.

ఎవరా! పోయేది.

ఆకటిచిచ్చుకు ఆహుతి కాబోయే ఒక అనాథుడను. 'ఆకలి'

'ఆకలి' 'ఆకలే' తీర్చేదెవరూ.

పద! పోదాం.

ఎంతవరకు.

మన ప్రాణాలు మనవశం తప్పే వరకూ.

నీరసించిన నరాలు, స్వస్థతలేని శరీరాలు ఓపికలేని ఒయ్యారాలు, భరింపలేని పీనుగు పెంటలు, ఇప్పుడు, దేశం, విప్లవం, ఎక్కడ.

అమ్మయ్యా! ఎవరక్కడ, నువ్వేనా కట్టుతో కొట్టుతా. ఏది ఒక్కసారి ఇటు చూడు నేనే.

ఆ! ఆ! నువ్వే. చేతులెలావచ్చేయి. అవును ఎందుకురావు. గుప్పెడు మెతుకులు కోసం శరీరాన్నే అమ్ముకునే రోజులు. భార్యకు భర్త, తల్లికి కూతురు, తండ్రికి కొడుకుఅనే వాత్సల్యాలే పోయాయి. 'ఎవరికివారే యమునాతీరే' ఇంకెక్కడి వాత్సల్యాలు. ఇవన్నీ క్షామ దేవతకు కానుకలు. నాంభార్యవు నువ్వు అని చెప్పుకోడానికే! చూడండి ఈ ఆకలిబాధ సమాజాన్ని ఏ దశకు తీసుకవచ్చిందో. ఆకలి బాధకు అందరు సమానమే. హిందూముస్లిం, అందరు ఏకమయ్యి క్షామ దేవతతో యుద్ధంచెయ్యండి మన దేశనాయకులకు అండగా నిలవండి పరాయి ప్రభుత్వాన్ని పారద్రోలండి, అంత వరకు మనకు మోక్షంలేదు. అప్పటిదాక యీలాగే అగ్నిలోపడిన శలభం లాగ మాడడమే. లేవండి. ఐక్యకంఠంతో భారత గీతి పాడండి.

అజంతా చిత్రాలు!



ఆనాడు యేనాడో వ్రాసిన అజంతా చిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆ కళా కోమలత్వాలు యీనాటి మహిళా మండలిలో అరుదు. మాతృత్వానికి అర్హత నిచ్చే పరిపూర్ణారోగ్యం ఈనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భ సంబంధమయిన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమాతుంది.

అరుణ

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనం.

(అన్ని మందుల షాపులలోనూ దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.